తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

2026
27
ఆగస్టు
గురువారం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం


## డిగ్రీ, డిప్లొమా మార్కులతో నేరుగా

# BEMLలో 1346 ఉద్యోగాలు..




ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవ్ లిమిటెడ్ (BEML) 1346 అప్రెంటిస్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న BEML., డిఫెన్స్, ఏరోస్పేస్, కన్స్ట్రక్షన్, రైల్, మెట్రో వంటి కీలక రంగాలకు అవసరమైన భారీ పరికరాలను తయారు చేస్తోంది. 1964లో బెంగళూరులో స్థాపించిన ఈ సంస్థలో అప్రెంటిస్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

### పోస్టులు:

- గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ (ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్)
- డిప్లొమా అప్రెంటిస్
- ట్రేడ్ అప్రెంటిస్

### అర్హతలు:

- గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: సంబంధిత విభాగంలో B.E / B.Tech ఉత్తీర్ణత
- డిప్లొమా అప్రెంటిస్: సంబంధిత విభాగంలో డిప్లొమా
- ట్రేడ్ అప్రెంటిస్: సంబంధిత ట్రేడ్‌లో ITI ఉత్తీర్ణత
- కనీస వయస్సు: 17 సంవత్సరాలు

### దరఖాస్తు చివరి తేదీ

08 సెప్టెంబర్, 2026

### ఎంపిక విధానం

మెరిట్ ఆధారంగా

### స్టైపెండ్ వివరాలు

- గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: నెలకు రూ.12,300
- డిప్లొమా అప్రెంటిస్: నెలకు రూ.10,900
- ట్రేడ్ అప్రెంటిస్: రూ.9,000 నుండి రూ.10,560 వరకు

పూర్తి వివరాలకు BEML అధికారిక రిక్రూట్‌మెంట్ వెబ్‌సైట్‌ను సంప్రదించండి.

## నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్‌లో 376 ఖాళీలు

NIC National Informatics Centre

నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ ఢిల్లీలోని భారత ప్రభుత్వ సంస్థ. ఇది ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందింది. ఈ సంస్థ 376 ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిని GATE స్కోర్ ఆధారంగా భర్తీ చేయనుంది.

### పోస్టులు, ఖాళీలు

సైంటిఫిక్/టెక్నికల్ అసిస్టెంట్-ఎ: 376 పోస్టులు

- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ : 300
- ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ : 26
- డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ : 50

గ్రూప్-బి ఎస్ & టి (Non-Gazetted)

### అర్హతలు

సంబంధిత విభాగంలో M.Sc / MS / MCA / B.Tech 2024, 2025, 2026 GATE స్కోర్ కార్డ్ తప్పనిసరి

### దరఖాస్తు వివరాలు

- దరఖాస్తు ప్రారంభం: 01 సెప్టెంబర్, 2026
- చివరి తేదీ: 30 సెప్టెంబర్, 2026
- దరఖాస్తు ఫీజు: రూ.800
- SC / ST / మహిళలు / PwD : ఫీజు లేదు

### ఎంపిక విధానం

స్టడీ సర్టిఫికెట్లు, GATE స్కోర్ కార్డ్, ఇతర డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక.

### జీతం

నెలకు రూ.35,400 – 1,12,400 వరకు

ఇతర వివరాలకు వెబ్‌సైట్: https://recruitment.nic.in

## విద్యార్థుల ఖాతాల్లోకి ఏటా రూ.లక్షా 25 వేలు!

కొందరు విద్యార్థులు ప్రతిభ ఉన్నా ఆర్థిక తోడ్పాటు లేక మధ్యలోనే చదువు ఆపేసి ఉపాధి బాట పడుతున్నారు. ఈ పరిస్థితి మార్చాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'పీఎం యంగ్ ఎచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డు స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా (పీఎం యశస్వి)' స్కీమ్ ను రూపొందించింది.



### స్కాలర్‌షిప్ వివరాలు

9 & 10 తరగతి విద్యార్థులకు వార్షిక రూ.75,000 వరకూ

ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక రూ.1,25,000 వరకూ

ట్యూషన్ ఫీజు | హాస్టల్ ఫీజు | ఇతర ఖర్చులు

### అర్హతలు

- OBC, EBC, డీనోటిఫైడ్ ట్రైబల్ వర్గాలకు చెందిన భారతీయ విద్యార్థులు.
- తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలకు మించకుండా ఉండాలి.
- 'యశస్వి' ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి.
- ఎంపిక పూర్తిగా ప్రతిభ (గత తరగతి మార్కుల ఆధారంగా).
- 8వ తరగతి పూర్తి చేసి ఉండాలి. 9, 10 తరగతులు ఉత్తీర్ణులైన వారు అప్లై చేసుకోవచ్చు.
- ఈ స్కాలర్‌షిప్ కేవలం గవర్నమెంట్ అధికృత 'టాప్ క్లాస్ స్కూల్స్'లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుంది.
- మొత్తం స్కాలర్‌షిప్‌లలో 30% అమ్మాయిలకు కేటాయింపు.

### ఎంపిక విధానం

మెరిట్ ఆధారంగా

### దరఖాస్తు విధానం

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.

పూర్తి వివరాలకు, దరఖాస్తు కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. www.education.gov.in/pm-yashasvi